# పిల్లలలో నులిపురుగుల సమస్యను నిర్మూలించాలి

- ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- చిన్నారులకు అల్బెండజోల్ టాబ్లెట్ వేసిన పద్మ



**కొత్తగూడెం, జూన్20(కెరటం ప్రతినిధి)**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీనగర్ పంచాయతీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులకు అల్బెండజోల్ టాబ్లెట్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చిన్న పిల్లలు ఎక్కువ శాతం మట్టిలో ఆడుతుంటారని, చేతులు కడుక్కోకుండా అలానే ఏదో ఒకటి తింటారని, వేళ్ళు నోట్లో పెట్టుకుంటూ ఉంటారని, మనకు తెలియకుండానే కడుపులో నులి పురుగులు చేరుతుంటాయని తెలిపారు. అప్పుడు కడుపులో నొప్పి వస్తుంది కాబట్టి అల్బెండజోల్ ఈ టాబ్లెట్ మూడు నెలలకు ఒకసారి వేస్తే నులిపురుగులను నివారించవచ్చు అని పేర్కొన్నారు. పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని, ఆకలి బాగా వేస్తుందని, ఆహారం మంచిగా తింటారని, కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ టాబ్లెట్ అన్ని టాబ్లెట్‌లా కాకుండా నమిలి నీళ్ళతో మింగాలి అని తెలిపారు. పిల్లలకు డివామింగ్‌కు సంబంధించిన టాబ్లెట్లను వేసి పిల్లలు ఎప్పుడూ చేతి గోర్లను కత్తిరించుకొని పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన మంచినీటిని త్రాగాలని, మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ ,ఎచ్ఎమ్ జ్యోతి రాణి, డాక్టర్ నూరి ఎంఎన్ఎమ్ సత్యవతి ,ఆశవర్కర్ ఝాన్సి ,అంగన్వాడీ టీచర్లు పుష్ప, అంజలి, ఆయమ్మలు, మణి,పద్మ, మల్లమ, కొల్లు కొండలరావు, యోగా గురువులు గమలాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.








## పిల్లలలో నులిపురుగుల సమస్యను నిర్మూలించాలి

**జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు**

**కొత్తగూడెం, జూన్20(కెరటం ప్రతినిధి)**

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమాన్ని చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్ నందు ప్రారంభించి పిల్లలకు డివామింగ్‌కు సంబంధించిన టాబ్లెట్లను వేసి పిల్లలు ఎప్పుడూ చేతి గోర్లను కత్తిరించుకొని పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన మంచినీటిని త్రాగాలని, మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెనగడప డాక్టర్ వాణి నులిపురుగుల ఉత్పత్తి, నివారణ, ఆరోగ్య పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించినారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షురాలు బాధావత్ శాంతి, డాక్టర్ నేహా అంబ్రీన్,;సిహెచ్ఓ జ్యోతి, ఎంపిఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వై చెన్నకేశవ, ఎంపీటీసీ పరమేశ్వర్, పాఠశాల హెడ్మాస్టర్ బాలాజీ,హెచ్ ఈ ఓ కే వెంకటేశ్వర్లు, హెచ్ ఎస్ పూర్ణ రావు, హెచ్ వి చంద్రకళ, ఏఎన్ఎం పి రాణి ఆశాలు ఎం మనీలా బి లక్ష్మి జె జయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## కార్మికవర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్
- జిల్లా మహాసభల ప్రచార కరపత్రాలను విడుదల చేసిన నేతలు

**కొత్తగూడెం, జూన్20(కెరటం ప్రతినిధి)**

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని సంఘం జిల్లా అధ్యక్షులు రాటి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఈ నెల 23న జరగనున్న ఏఐటీయూసీ జిల్లా ద్వితీయ మహాసభల ప్రచార కారపత్రాలని జిల్లా కమిటీ ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో జరుగుతున్న ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జునరావు, జి నగేష్, జె గట్టయ్య, రాజేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, కొత్తూరు రవి తదితరులు పాల్గొన్నారు.